విశాలాంధ్ర

ప్రకాశం బాపట్ల

మంగళవారం 07 జనవరి 2025 8 పేజీలు

ఎస్సీ ఉపకులాల సమగ్ర సమాచారం ఇవ్వండి

ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఎస్సీ ఉప కులాల వారిగా సామాజిక, రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై కచ్చితమైన గణాంకాలతో సమగ్ర వివరాలను అందించాలని ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను కోరారు. ప్రకాశం జిల్లా పర్యటలో భాగంగా ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా సోమవారం ఉదయం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో జిల్లాకు సంబంధించి ఎస్సీలలోని ఉపకులాల వారిగా జనాభా, వారి స్థితిగతులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లాలోని ఎస్సీ ప్రజల గణాంకాలను ఏకసభ్య కమీషన్ చైర్మన్‌కు వివరిస్తూ పూర్వపు ప్రకాశం జిల్లాలో మొత్తం 56 మండలాలు ఉన్నాయని, అందులో ప్రస్తుత ప్రకాశం జిల్లాలో 38 మండలాలు, బాపట్ల జిల్లాలో 13 మండలాలు మరియు నెల్లూరు జిల్లాలో 5 మండలాలు ఉన్నాయని వివ రించారు. 2011 జనాభా గణన ఆధారంగా పూర్వపు ప్రకాశం జిల్లాలో జనాభా మొత్తం 33,97, 448 కాగా, అందులో ఎస్సీ జనాభా మొత్తం 7,87,861 ఉన్నారని వివరించారు. అందులో పురుషులు 3,97,242 మరియు స్త్రీలు 3,90, 619 ఉన్నారు. ఎస్సీ అక్షరాస్యత జనాభా మొత్తం 4,10,946 కాగా, అందులో పురుషులు 2,40,551 మరియు స్త్రీలు 1,70,395 ఉన్నాయన్నారు. ఎస్సీ అక్షరాస్యత శాతం మొత్తం 59.75శాతం కాగా, అందులో పురుషుల శాతం 69.50 శాతం మరియు మిగతా 2 లో ...

చలి చంపుతోంది..!

- కనిష్ఠస్థాయికి ఉష్ణోగ్రతలు
- హృద్రోగులు,అస్తమా బాధితులు జరభద్రం
- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

విశాలాంధ్ర-పిసీపల్లి : వాతావరణంలో మార్పులు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పగలు కాస్త ఎండగా ఉంటున్నా రాత్రి అయితే చాలు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. చలిగాలులు అధికంగా ప్రారంభమయ్యాయి. దీంతో వృద్ధులు,పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం, వేకువజామున కురుస్తున్న మంచుతో ప్రస్తుత పంటలకు నష్టమని వ్యవసాయ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. అంతేకాకుండా గుండె జబ్బులతో బాధపడేవారు ఆస్తమా బాధితులు మందులను సిద్ధంగా ఉంచు కోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

వెంటాడుతున్న చల్లని వాతావరణం :-

ఈ మధ్యకాలంలో తుఫాన్ కారణంగా వర్షాలతో వాతావరణం చిత్తడిగా ఉంది. వారం రోజుల పాటు సూర్యుడు అడ్రస్ లేకపోవడంతో చల్లగాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి మిగతా 2 లో ...

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- 10న కలెక్టరేట్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని. రాష్ట్ర ప్రభుత్యం పేద వారి సొంత ఇంటి కళ నెరవేర్చాలని, కోరుతూ ఈనెల 10వ తేదిన సీపీఐ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న మహాధర్నా లో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ పిలుపు నిచ్చారు.సోమవారం నగరం లోని పలుప్రాంతాల సీపీఐ బృందం ధర్నాకు సంబంధించిన ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వంప్రజల సంక్షేమం పక్కన పెట్టికార్పొరేట్ కంపెనీలకు రాయితీలు పేదలకు నెత్తిన భారాలు మోపి,రకరకాల పద్ధతులతో ప్రజలను ఇబ్బందులు పెట్టిన కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను రాష్ట్రంలో అమలు చేశారని వివరించారు.గత పాలకులు ప్రజల అభివృద్ధి నిమరచి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు.అందుకే రాష్ట్ర ప్రజలు సరైన సమాధానం చెప్పారని విమర్శించారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) అధ్యర్యంలో అర్హులైన అందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. ఈ పాటికే గత ప్రభుత్వం ఇచ్చిన 22వేల పట్టాలకి పొజిషన్ చూపాలని, 42డివిజన్ గుజ్జుల సరళదేవి నగర్, 2వ డివిజన్ కార్మిక నగర్ వాసులకు పట్టాలు ఇవ్వాలని. ఒంగోలు కలెక్టర్ ఆఫీస్ వద్ద మహాధర్నాను జయప్రదం చేయాలనీ కోరారు.కార్యక్రమం లో సీపీఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ శ్రీనివాస్,బేవరీస్ ముఠా రాష్ట్ర నాయకులు,లోకేష్ ఒంగోలు యూనియన్ నాయకులు పి.విశ్వనాద్ పలువురు కార్మికులు పాల్గొన్నారు..

అర్జీలు పరిష్కరించాలి

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చి అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో ఉద్యోగుల కుటుంబాల సభ్యులు హౌస్ హెల్డ్ డేటాలో 1888 మంది నమోదు కాలేదు అన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ, పోలీస్ శాఖ, ప్రజాఆరోగ్యశాఖ లో 1200 మందిసభ్యులు హౌస్ హెల్డ్ డేటాలో నమోదు కాలేదన్నారు. వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఉద్యోగుల కుటుంబాల సభ్యుల వివరాలను హౌస్ 2

పర్చులో ఘోర అగ్ని ప్రమాదం

ఇద్దరు సజీవ దహనం

తల్లికి తీవ్రగాయాలు...అధికారులు సందర్శన

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు రామాలయం వీధిలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఇంటిలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వ్యాపించటంతో ఇద్దరు మృతిచెందారు. దాసరి వెంకటేశ్వర్లు, లక్ష్మీరాజ్యం దంపతులకు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుమార్తెలలో మాధవీ లత(30), నాగమణి(34) అనారోగ్యంతో ఇందివద్దనే ఉంటున్నారు. కుమారుడు లారీ క్లీనర్‌గా పనిచేస్తున్నారు. దంపతులు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రేకుల ఇంటిలో నివాసము ఉంటున్నారు. ఇంటికి నిప్పు అంటుకున్న సమయంలో తల్లి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లి లక్ష్మీరాజ్యం కుమార్తెలును కాపాడుటకు తీవ్రప్రయత్నం చేసినప్పటికి ఫలితం లేకుండపోయింది. సంఘటనలో ఇద్దరు కుమార్తెలు సజీవం దహనం అయ్యారు. లక్ష్మీరాజ్యంకు తీవ్రగాయాలు కావటంతో గుంటూరు సర్వజన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సంఘటన జరిగిన ఇంటిని బాపట్ల డిఎస్పీ గోగినేని రామాజంనేయులు, ఎస్సై రత్న కుమారి, పోలీసు సిబ్బంది సందర్శించి విచారణ చేపట్టారు. క్లూస్‌టీం బృందం అనవాళ్లను సేకరించింది. విద్యుత్ ఏడీఈ రమేష్ బాబు, ఏఈఈ రమేష్ నాయక్, సిబ్బంది ఇంటిని సందర్శించి విద్యుత్ సరఫరాలో లోపంలేదని తెలిపారు. తహశీల్దార్ పి.బ్రహ్మయ్య, ఎంఆర్ఐ బి.ప్రేమ్‌కుమార్, విఆర్ఓ వై.శ్రీనివాసరావు ఇంటివద్ద కుటుంబ సభ్యులతో వివరాలు తెలుసుకొని నివేదికను ఉన్నత అధికారులకు అందించారు. మృతులను శవపరీక్ష కొరకు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.

ఎస్సీ ఉపకులాల సమగ్ర సమాచారం ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

స్త్రీల శాతం 49.86శాతం గా ఉందని కలెక్టర్ వివరించారు. ఏకసభ్య కమీషన్ పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికారుల నుండి సేకరించిన సమాచారం ప్రకారం ఉద్యోగులలో ఎస్సీలోని అన్ని ఉప కులాలు కలిపి మొత్తం 36,669 మంది ఉన్నారని, అందులో మాల కులములో 21,739, మాదిగ కులములో 14,770 మరియు ఇతర ఉపకులాలు 160 మంది ఉన్నారని వివరించారు రాజకీయంగా మునిసిపాలిటీలలో మాల కులములో 23 మంది, మాదిగ కులములో 13 మంది వివిధ పదవులలో ఉన్నారని, అలాగే పంచాయతీలలో మాల కులంలో 1,386 మంది, మాదిగ కులంలో 1,867 మంది మరియు ఇతర ఉప కులాల్లో 5 మంది వివిధ పదవులలో ఉన్నారని జిల్లా కలెక్టర్, కమీషన్‌కు వివరించారు. అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఉత్తర్వులు, కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై అధ్యయనానికి ఏకసభ్య కమీషన్ ను ఏర్పాటు చేసిందని, జిల్లాల స్థాయిలో ఎస్సీలలోని 59 ఉపకులాల పరిస్థితులపై అధ్యయనాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమతమ శాఖలలో పనిచేస్తున్న ఎస్సి ఉద్యోగుల వివరాలను, క్యాడర్, ఉపకులాల వారీగా కచ్చితమైన గణాంకాలతో కూడిన సమాచారం తమకు సమర్పించాలని కోరారు. స్థానిక సంస్థలలో ఎస్సీల ప్రజాప్రతినిధ్యంపై ఉపకులాల వారీగా సమాచారం అందజేయాలని అధికారులను కోరారు. అలాగే విద్య, ఉపాధి రంగాలలో ఉపకులాల వారీ సమాచారాన్ని డిఈఓ, డిఆర్డిఏ, మున్సిపాలిటీ, పరిశ్రమలు, హౌసింగ్ తదితర శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారులు లక్ష్మి ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. అధికారులతో సమావేశం అనంతరం ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, వివిధ ఎస్సి ఉపకులాలకు చెందిన ప్రజలు, సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు, వినతులు, విజ్ఞాపనలను స్వీకరించారు. మొత్తం 355 అర్జీలు రావడం జరిగింది. పలువురు కుల సంఘాల నేతలు, ప్రజలు తమ అభిప్రాయాలను కమిషన్ చైర్మన్ ఎదుట వ్యక్తం చేశారు.

చలి చంపుతోంది..!

మొదటి పేజీ తరువాయి

చేశాయి. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా చల్లని గాలులు వీస్తున్నాయి రుతుప వనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రత అధికంగా తగ్గుతున్నాయి. అందుకని ప్రతి ఒక్కరూ మాస్కులు శానిటైజర్ ఉపయోగించడం మంచిదని వైద్యులు తెలియజేస్తున్నారు. వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ఉదయం అయినా సూర్యుడి దర్శనం ఇవ్వడంలేదు ఆకా శంలో మబ్బులు కమ్ముతూ ఉండగా మంచు మధ్యలో నుండి 10 గంటలు దాటిన తర్వాత సూర్యుడు పూర్తిగా దర్శనమిస్తున్నాడు. సాయంత్రం ఐదు గంటలు కాకముందే మాయమైపోతున్నాడు. దీంతో పగటికాలం తగ్గిపోయింది సాయంత్రం అయితే చలిగాలులు ఎక్కువగా వీస్తున్నాయి తగ్గుతున్న ఉష్ణోగ్రతలకు పిల్లలు, వృద్ధులు గజగజ వనకాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పుంజుకుంటున్న స్వెట్టర్ల వ్యాపారం :

వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజలు ధరించే దుస్తులకు భారీ డిమాండ్ ఏర్పడింది. చలి నుండి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ ప్రత్యేక దుస్తులు ఉప యోగించడానికి ఇష్టపడుతుంటారు. ఈ నేప థ్యంలో స్వెట్టర్లు,రగ్గులు, దుప్పట్ల వ్యాపారం పుంజు కుంటుంది. మార్కెట్లో చలిని తట్టుకునే విధంగా రూపొందించిన కోట్లు సిద్ధంగా ఉన్నాయి ఇప్పటికే బీరువా అడుగు అరల్లో దాచిన చలి కోట్లు బయట కు తీసి ప్రజలు ఉపయోగిస్తున్నారు. చిన్నా రులు యువత ఇష్టపడే కొత్త వింటర్ కలెక్షన్లతో దుకా ణాలు సరికొత్త సరుకులతో నిండిపోయాయి. చలి నుండి రక్షణ పొందడానికి వేడి దుస్తులు ధరించడం తప్పటం లేదు.

వ్యాయామం తప్పనిసరి :

చలికాలంలో ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం తప్పనిసరని నిపుణులు సూచిస్తున్నారు ఉదయం సాయంత్రం వేళల్లో రోజూ చేసే వ్యాయామానికి అదనంగా షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్ ఆడినట్లయితే ఫిట్నెస్ కాపాడుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. సాధారణంగా వాతావ రణం చల్లగా ఉన్నప్పుడు అంతగా దాహం వేయదు అలా అని మనం సరిపోని నీరు తీసుకోకుంటే శరీరం డీహైడ్రేట్ అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి పరిశుభ్రమైన నీటిని తగినంత తీసుకోవడం మంచిది. చలికాలం చాలామందికి కండరాలు పట్టేసి లేని పోనీ నొప్పులు వస్తుంటాయి వాటిని నివారించడానికి వ్యాయామం ఒకటే సరైన మార్గం లేకపోతే గుండె సంబంధిత వ్యాధులతో , ఆయాసంతో ఇబ్బంది పడేవారు తగినన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

అర్జీలు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

హెల్త్ సర్వేలో డేటాలో నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులను సంక్రాంతి నాటికి పూర్తి చేసి ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు రూ. 46 కోట్ల పనులు మాత్రమే జరిగాయని పనులు వేగవంతం చేసి సంక్రాంతి నాటికి పూర్తి చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనుల పురోగతిని పరిశీలించాలన్నారు.జిల్లాలో పెన్షన్లు పంపిణీలో అక్రమాలకు పాల్పడిన వారిపై చర్య లు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదే శించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మోమెంటోలు, ప్రశంసా పత్రాలతోపాటు నగదు పురస్కారం కూడా జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం బాపట్లకు చెందిన 16 మంది బృందం బధిరులు నెల్లూరులో క్రికెట్ పోటీలు విజేతలు కప్ గెలుసుకున్నందుకు వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విల్సేమ్స్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, డ్వామా ప్రాజెక్ట్ పద్మాజ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

గృహ,పట్టణ వ్యవహారల కమిటీ సమావేశంలో మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు: ఢిల్లోలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్ లో గృహ,పట్టణ వ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో మరియు నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ , హౌసింగ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గురువిందగుంటలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర- పెదపారుపూ డి: మండలం లోని గురు విందగుంట గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు రీ సర్వే డిటీ సుందరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పొలం స్థలం భూమి తదితర సమస్యలు పరిష్కారం కొరకు అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పె క్టర్ శ్రీనివాస్, మండల సర్వేయర్ రాంబాబు, వీఆర్వో దానియల్, గ్రామ సర్వేయర్ కీర్తి పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెద్దారవీడు : ప్రజా సమస్యలను వెలికితీసి ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో విశాలాంధ్ర దినపత్రిక ముందుంటుందని తహశీల్దార్ పి. శైలేంద్ర కుమార్ అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం నందు బుధవారం విశాలాంధ్ర 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కర్షకులువైపు పోరాడుతున్న విశాలాంధ్ర దినపత్రిక సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ షేక్.ఇబ్రహీం ఖలీల్,ఆర్ఐ గోపి తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద ఘటనపై ఎమ్మెల్యే ఏలూరి దిగ్భ్రాంతి

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరులో సోమవారం జరిగిన అగ్నిప్రమాదం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో దాసరి వెంకటేశ్వర్లు కుమార్తెలు నాగమణి, మాధవీ లత , మృతి చెందడం చాలా బాధాకర మన్నారు. ఈ ఘటన తనను కలచివేసింద న్నారు. చికిత్స పొందుతున్న వెంకటేశ్వర సతీమణి లక్ష్మీరాజ్యం త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని అన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే ఏలూరి చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పైడమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-పెదన : పట్టణంలో పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ముగింపు అనంతరం నిర్వహించు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రారంభించారు. కృష్ణా జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కార్యనిర్మాణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు తెలిపారు. మొత్తం 8 కౌంటర్లు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఆలయ పునర్‌నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - గూడూరు : కృష్ణా జిల్లా, గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామంలో అందే వారి వీధిలో పురాతనమైన సీతారాముల ఆలయ పునఃనిర్మాణం కార్యక్రమంలో భాగంగా పేరిశెట్టి గోపీకృష్ణ- యశోద గోపీకృష్ణ దంపతుల తనయుడు పేరిశెట్టి మణికంఠ గోపీకృష్ణ రూ.లక్షా ఎనిమిది వేలు చెక్కు రూపంలో గోపికృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేరిశెట్టి మధుసూదనరావు, కుర్మా వెంకటేశ్వరరావు, కట్టా కోటేశ్వరరావు, పేరిశెట్టి నాగరవి, మేడక కోటనాగేంద్రం ద్వారా ఆలయ కమిటీ సభ్యులు అందే వెంకయ్య నాయుడుకు అందజేశారు. ఆలయపునఃనిర్మాణానికి సహకరించిన ట్రస్టు వారికి ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు, మధుసూదనరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,27,622

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆదివారం ఆదాయం రూ.1, 27,622 వచ్చినట్లు దేవస్థాన కార్యనిర్వహణ అధికారి శ్రీగిరి నరసింహబాబు తెలిపారు. వీటిలో టిక్కెట్లు అమ్మకం ద్వారా రూ.34,900, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.18610, శాశ్విత అన్నదానం విరాళంలు 18480, మహాప్రాకార నిర్మాణం కొరకు విరాళాలు రూ.50116, పంచామృతాభిషేకాల విరాళాలు రూ.5.516, వాటిలో మహాప్రాకార నిర్మాణానికి ప్రకాశం జిల్లా పొదిలి విశ్వనాథపురంకు చెందిన యడవల్లి రమేష్‌బాబు భార్య విజయలక్ష్మి కుమార్తెలు వైష్ణవి, లిఖిత కుటుంబ సభ్యులు రూ.50,116 ఇచ్చినట్లు ఈఓ నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి సస్పెన్షన్

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమర నాయుడుపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాలలో పిఎస్ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పఠాన్ కరీముల్లాను సస్పెండ్ చేసినట్లు స్థానిక ఎంఈఓ తెలిపారు. వివరాల ప్రకారం గత నెల 18వ తేదీన వివిధ దినపత్రికల్లో పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలపై అసభ్యకరంగా ప్రవర్తించినట్లు వచ్చిన వార్తలపై జిల్లా విద్యాశాఖ అధికారి స్థానిక మండల విద్య అధికారి ఆర్ వస్త్రం నాయకను కరీముల్లాపై విచారణ జరిపి లిఖిత పూర్వకంగా అందజేయమని ఆదేశాలు ఇచ్చారు. మండల విద్యాశాఖ అధికారి పడమర నాయుడుపాలెం పాఠశాలలో విచారణ జరపగా విచారణలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోసుల వెంకటేశ్వర్లు తొమ్మిదవ తరగతి విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించినట్టు ఫిర్యాదు చేసారు. గ్రామస్తులు తెలిపిన వివరాలను నమోదు చేసి జిల్లా అధికారికి పంపటం జరిగింది. దీంతో పఠాన్ కరీముల్లా ఉపాధ్యాయుడుని సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

భైరవకోన సందర్శించిన జడ్పీటీసీ గుంటక

విశాలాంధ్ర-వెలిగండ్ల : సోమవారం భైరవకోన నందు వైఎస్ఆర్సిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కుమారుని రెండవ జన్మదిన వేడుకలలో ప్రకాశం జిల్లా జడ్పీటీసీ సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. అనంతరం దేవుని దర్శించుకుని ఆయన మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులు బాబుపై ఉండాలని ప్రజలందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని దేవుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, కాకర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర కమిటీలు ఎన్నిక

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : ప్రజా సంకల్ప వేదిక ఆంధ్రప్రదేశ్ ఆదివారం గుంటూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం నందు 2025 రాష్ట్ర కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జాతీయ అధ్యక్షుడు మదిరే రంగ సాయి రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన రాష్ట్ర కమిటీ వివిధ విభాగాలను ప్రజా చైతన్య విభాగం, ప్రజాసమస్యల పరిష్కార విభాగం, మానవ హక్కుల పరిరక్షణ విభాగం, అవినీతి నిరోధక విభాగం, ఆర్టీఐ విభాగం, మహిళా అండ్ శిషు సాధికరత విభాగం, న్యాయ విభాగం, జర్నలిజం విభాగంల నుంచి రాష్ట్ర కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ ఆర్టీఐ విభాగం నుంచి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ప్రకాశం జిల్లా మార్కాపురం నుంచి షేక్ మునీర్ బాషా ఎన్నికైనట్లు అధ్యక్షుడు మదిరే రంగ సాయి రెడ్డి తెలిపారు.

ఏ వన్ గ్లోబల్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-మార్కాపురం : ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీ బేగ్ ఆధ్వర్యంలో ముందస్తుగా సంక్రాంతి పండుగ సంబరాలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలను పర్యవేక్షించిన అనంతరం అలీబేగ్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమైన మన దేశంలో అన్ని కులాలను, మతాలను గౌరవించడంతోపాటు అన్ని వర్గాల సాంప్రదాయ పండుగలను జరుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తమ కళాశాలలో ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి, దసరా, క్రిస్మస్, రంజాన్ తదితర ముఖ్యమైన పండుగలకు జరుపుకోవడం ఆనవాయితీ ఉందని అన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొని విజేతలను కళాశాల చైర్మన్ డాక్టర్ షంషేర్ అలీబేగ్ అభినందించారు.

ఇస్తిమా ఏర్పాట్లను దామచర్ల పరిశీలన

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు నగరంలో ఈనెల 9,10,11 తేదీలలో నిర్వహించనున్న ఇస్తిమా కార్యక్రమ నిర్వహణ పనులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పరిశీలించారు. స్థానిక గుంటూరు రోడ్డు ఐటీఐ కాలేజీ ప్రాంగణంలో ముస్లిం మత పెద్దలు దామచర్లను సాదరంగా ఆహ్వానించారు. ఏర్పాట్లు గురించి వివరించారు.

కొనసాగుతున్న దేహదారుఢ్య పరీక్షలు



విశాలాంధ్ర-ఒంగోలు: పోలీస్ నియామక ప్రక్రియలో భాగంగా కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షల్లో అర్హత సాధించిన జిల్లాలోని అభ్యర్థులకు సోమవారం ఉదయం 5 గంటల నుండి ఒంగోలు పోలీసు కవాతు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు (పీఎంటీ, పీఈటీ) పరీక్షలు నిర్వహించారు. ఆరవ రోజు 600 మంది అభ్యర్థులకు గాను 319 మంది హాజరయ్యి పాల్గొనగా, వీరిలో 233 మంది తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారు.ఏపీ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు సూచించిన నియమాల ప్రకారం ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పకడ్బందీగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షల ముందు సర్టిఫికెట్ పరిశీలన, ఎత్తు ,ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్మెంట్లు చేయబడతాయని, తర్వాత బయోమెట్రిక్ వెరిఫికేషన్ జరుగుతుందని వివరించారు. దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ దామోదర్ చెప్పారు. ప్రతి ఈవెంట్ సీసీకెమెరాలు, డ్రోన్ పర్యవేక్షణలో జరుగుతుందని వివరించారు.దేహదారుఢ్య పరీక్షలకు అభ్యర్థులు వెరిఫికేషన్ కోసం ఒరిజినల్ ధ్రువపత్రాలు తీసుకొని రావాలన్నారు. అభ్యర్థుల కొరకు వైద్య శిబిరం, మంచినీరుతో పాటు అవసరమైన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఈవెంట్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ రామ్మోహన్‌రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, సీఐలు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్ఞానకృత్విక్ యాదవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మంజు భార్గవిల ముద్దుల తనయుడు దద్దాల జ్ఞాన కృత్విక్ రెండో జన్మదిన వేడుక సిఎస్పురం మండలం అంబవరం కొత్తపల్లి లోని భైరవకోన పుణ్యక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దద్దాల దంపతులు త్రిముక దుర్గంబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో మొక్కుబడిగా సమర్పించిన గోవును ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా జ్ఞాన కృత్విక్ జన్మదిన కార్యక్రమానికి ఆరు మండలాల నుంచి విచ్చేసిన నాయకులకు కార్యకర్తలకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపత రెడ్డి, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం,పీసీ పల్లి జడ్పిటిసి లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతు లూరి ప్రకాశం,పామూరు మండలం సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి,పీసీపల్లి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, పీసీపల్లి ఎంపీపీ అత్యాల జఫన్యా, హెచ్ఎం పాడు మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, కొండారెడ్డి జయ రామిరెడ్డి మేకల మాల్యాద్రి,సుదర్శన్, వీరాంజనేయులు,రమేష్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ చాంద్ బాషా,బూత్ కమిటీ అధ్యక్షులు గట్ల విజయభాస్కర్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట్రావు చౌదరి రేగుల బాలయ్య చౌదరి సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల రెడ్డి,కనిగిరి, రాచపూడి మాణిక్యరావు, సిఎస్పురం మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, మితికల గురవయ్య కోయిలంపాడు సర్పంచ్ బుజ్జి చంద్రశేఖర్ రెడ్డి, వెలిగండ్ల ఎంపీపీ లక్ష్మీకాంతం తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు నాగూరు, వెంకటరమయ్య,బొబ్బ వెంకటరెడ్డి, పామూరు ఎస్టీ సెల్ శ్రీరామ్ శ్రీనివాస్,ఎంపీటీసీ పెద్దన్న, వాకమల్ల రాజశేఖర్ రెడ్డి, హెచ్ఎం పాడు మండలం పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్, రైతు సంగం నాయకులు సిద్దారెడ్డి, మర్లవెంకటేశ్వర్ రెడ్డి,గురు ప్రసాద్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, రసూల్ డాక్టర్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ బుజ్జి, మున్సిపల్ కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి మహిళా నాయకులు నాగమణి నాగూర్‌బీ,భారతి పాల్గొన్నారు.

నిత్యావసర ధరల నియంత్రణలో ప్రభుత్వం విఫలం

ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బి.ఆర్ గౌస్



విశాలాంధ్ర-ఒంగోలు: డబుల్ ఇంజన్ సర్కార్ పేరుతో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర ధరలను అదుపు చేయడంలో తీవ్రంగా విఫలమైందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బి.ఆర్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే నిత్యావసర ధరలను పెంచబోమని, అవసరమైతే నిత్యావసర సరుకుల ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి ధరలను తగ్గిస్తామని కల్లబొల్లి మాటలు చెప్పిందని ,ఈరోజు వ్యాపారులంతా కూటమిగా ఏర్పడి ధరలు పెంచుకుంటూ పోతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉందన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ వేళల్లో నిత్యవసర ధరలు పెరుగుదలతో మధ్యతరగతి, దిగువ తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం మేలుకొని కనీసం పండుగ వేళలోనైనా నిత్యవసర సరుకుల మరియు కూరగాయల ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో తేవాలని గౌస్ అన్నారు.

9న టీడీపీలో చేరనున్న 'గుంటక'

విశాలాంధ్ర-మార్కాపురం : వైసిపి పార్టీకి ఇటీవల రాజీనామా చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తన అనుచరులతో కలసి ఈ నెల 9వ తేదీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సన్నిహితులతో పాటు మున్సిపల్ మాజీ ఇన్‌ఛార్జి చైర్మన్ ఎన్‌కె షేక్షావలి కూడా పార్టీలో చేరనున్నారని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన, మాతృ సంస్థ అయిన టిడిపిలోకి చేరడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజక వర్గం పురోభివృద్ధి సాధిస్తుందని ఆశిస్తున్నానని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి అన్నారు.

పింఛన్‌దారులను తనిఖీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పెన్షన్స్ మంచానికే పరిమితమై రూ. 15000 పెన్షన్ తీసుకునే రోగుల యొక్క స్థితిని తెలుసుకునేందుకు వెరిఫికేషన్ మండలంలోని పలు గ్రామాలలో ఎంపీడీవో నాసర్‌రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. దోర్నాల మండలంలో 12 మంది రోగులను డాక్టర్ల బృందం పరిశీలించడం జరిగింది. దోర్నాల -4 పరిధిలో 3,దోర్నాల - 3 సచివాలయ పరిధిలో 1 , దోర్నాల -2 పరిధిలో 1,చిన్న గుడిపాడు సచివాలయం పరిధిలో 2, పెద్ద బొమ్మలాపురం సచివాలయం పరిధిలో 5 గురు రోగులను డాక్టర్ బృందం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ అబ్దుల్ కలాం, డాక్టర్ వి సాయికిరణ్, డాక్టర్ ఏ శంకర్ రెడ్డి, ఎంపీడీవో నాసర్ రెడ్డి, సిహెచ్ఓ మందగిరి రాజేష్, సచివాలయ సిబ్బంది , ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎన్ఎంలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అబాకస్‌లో చంద్రశేఖర్ ప్రతిభ

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మార్కాపురంలో ఆదివారం నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయి పోటీ పరీక్షల్లో బేస్తవారిపేట మండలంలోని అక్కపల్లి శ్రీ సాయి అక్షర ఉన్నత పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న డి. చంద్రశేఖర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆ విద్యార్థికి మెమెంటో, సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. చంద్రశేఖర్‌కు పాఠశాల ప్రిన్సిపాల్ సోమశేఖర్ రెడ్డి, కరెస్పాండెంట్ జగదీశ్వర్ రెడ్డి, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందనలు తెలియజేశారు.

'పది' విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక వైఎస్ఆర్ జడ్పీ హైస్కూల్లో సోమవారం బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ చేశారు జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ దర్శి ఎమ్మెల్యే జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు జడ్పిటిసి నుసుమ్ వెంకట నాగిరెడ్డి కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వస్త్రం నాయక్ ఎంపీటీసీ బుల్లం వెంకట నరసయ్య స్కూల్ కమిటీ చైర్మన్ మల్లికార్జున రావు వైస్ చైర్మన్ అంజి గోపాలకృష్ణ ప్రధానోపాధ్యాయులు సాయి ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-తాళ్లూరు : సంస్కృతి సంప్రదాయాలకు కాపాడేందుకు ఏబీసీ హైస్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి -2 సుధాకర్ రావు అన్నారు. ఏబీసీ హైస్కూల్‌లో సంక్రాంతి సంబరాలలో భాగంగా సోమవారం ముగ్గుల పోటీలను ఎంఈఓ-2 ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీలలో పాల్గొని ముచ్చటగా ముగ్గులు వేసారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను, ప్రోత్సాహక బహుమతులను సంక్రాంతి సంబరాల సందర్భంగా అందజేస్తామని ఏబీసీ హైస్కూల్ యాజమాన్యం తెలిపారు.కరస్పాండెంట్ టి. శ్రీనివాస రెడ్డి , ప్రధానోపాధ్యాయుడు కె. వెంకటేశ్వర రావు , డైరెక్టర్ కాలేషాబాబులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సేవలు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : అంగన్‌వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలు ఉపయోగించు కోవాలని వక్తలు కోరారు. వెలుగువారిపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలోని ఐసీడీఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం, విద్యా వికాసంగురించి సోమవారం ప్రదర్శన ఏర్పాటు చేసి చిన్నారులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను చేర్పించి వారి శారీరక, మానసిక వికాసానికి, జ్ఞానాభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. అంగన్వాడి కార్యకర్త ఆర్ సునీత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై

కలెక్టరేట్ వద్ద ఇరువర్గాలు తోపులాట

- కొన్ని గంటల పాటు పోలీసుల వలయంలో కలెక్టరేట్
- ఎస్సీ వర్గీకరణపై అభిప్రాయ సేకరణ కోసం ఏకసభ్య కమిషన్ రాకతో ఉద్రిక్త పరిస్థితి
- రెండుగా విడిపోయి వాగ్వివాదానికి దిగిన దళితులు
- ప్రతి ఒక్కరినీ పరిశీలించి కలెక్టరేట్‌లో పంపిన పోలీసులు

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలు కలెక్టరేట్ భవనం కొన్ని గంటలపాటు పోలీసుల వలయంలో చిక్కుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎస్సీ వర్గీకరణ పై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏక సభ్య కమిషన్ సభ్యులు రాజీవ్ రంజాన్ మిశ్ర ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఒంగోలులోని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఉన్నారు. ఈ నేపథ్యంలో మాల, మాదిగలు రెండుగా విడిపోయి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. దీంతో ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇంటిలిజెంట్ వర్గాల సమాచారం మెరకు పోలీసులు భారీ ఎత్తున కలెక్టరేట్ ను చుట్టుముట్టారు. మాల సామాజిక వర్గం వారు దళితులంతా ఐక్యంగా ఉంటారని, తమ మధ్య వర్గీకరణ చిచ్చు పెట్టద్దని, ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పుండగా, మాదిగ సామాజిక వర్గం వారు మాత్రం తమకు రిజర్వేషన్లు తీవ్ర అన్యాయం జరుగుతుందని, వర్గీకరణ మాత్రమే తమ కులాలు అభివృద్ధి చెందుతాయని, తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని, అందుకే దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు నిర్వహిస్తున్నామని పేర్కొంటున్నారు. మాదిగలు కలెక్టరేట్ లోని మీకోసం భవనం వద్ద ఉండగా మాల ఉద్యోగుల సంఘాల నాయకులు ఒక్కసారిగా మీకోసం భవన్ వద్దకు దూసుకు వచ్చారు. దీంతో ఒక్కసారిగా అనూహ్యంగా తోపులాటలు జరిగాయి. ఒకరినొకరు నెట్టు కున్నారు. మాటలు యుద్ధం సాగింది. పరిస్థితిని గమనించిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా కల్తేటు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ ఉద్యోగులను సైతం ఐడి కార్డులను చూసి మరి లోపలికి పంపారు. అభిప్రాయ సేకరణకు వచ్చిన దళిత వర్గాలను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి కలెక్టరేట్లోకి పంపారు. ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు నేతృత్వంలో కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులను దారిలోకి తెచ్చారు.

భైరవకోనకు 'దద్దాల' కుటుంబ సభ్యుల సందర్శన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన, పర్యాటక కేంద్రమైన శైవ క్షేత్రమైన భైరవకోనను కనిగిరి వైసీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ సతీమణి మంజు భార్గవి కుటుంబ సభ్యులు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దద్దాల నారాయణ కుమారుడు జ్ఞాన కృత్విక్ రెండవ జన్మదినం సందర్భంగా దద్దాల కుటుంబ సభ్యులు ముందుగా భైరవకోనలోని జలపాతాన్ని వీక్షించి అనంతరం భైరవకోనలోని కాళభైరవేశ్వరస్వామిని, దుర్గాంబను, శివ లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మొక్కుబడి సందర్భంగా గోవును భైరవకోన నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ కుటుంబ సభ్యులకు దేవస్థానం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి దుశ్శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీటీసీల సంఘం అధ్యక్షులు, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, భైరవకోన మాజీ చైర్మన్ కమ్మినేటి సుబ్బమ్మ, సీఎస్‌పురం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మిలికాల గురవయ్య, అంబవరం మాజీ సర్పంచి రమణయ్య, వైసీపీ నాయకులు మన్నేపల్లి పెద్దన్న, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవుని రాజ్యసువార్తను ప్రకటించాలి

చర్చి ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డిపి యేసయ్య

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మనుషులు కల్పించే పద్ధతులు దైవోపదేశ ములని కాకుండా దేవుని ఉపదేశములు బోధిస్తూ దేవుని రాజ్యసువార్తను ప్రకటించాలని చర్చ్ ఆఫ్ క్రైస్ట్ డైరెక్టర్ డిపి యేసయ్య అన్నారు. పెద్దదోర్నాల మండల క్రిస్టియన్ పాస్టర్స్ అండ్ ఇవాంజెలిస్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం రామచంద్ర కోట గ్రామంలో సువార్తికుల సదస్సు జరిగింది. ఈ సదస్సుకు యూనియన్ నాయకులు తంగిరాల యాకోబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దర్శనం యోహాను, మాకం అబ్రహం, చేదురి పాల్, ఎలకపాటి ఇమ్మానియేల్, శాంతి వర్ధన్, గౌతమ్ చిన్న ఎల్లయ్య, సింగా అవులయ్య, సింగా వెంకటేశ్వర్లు, సింగా ఏసులు, మాన్ల వెంకటేశ్వర్లు (యోహాను) తంగిరాల.సురేష్, పూర్ణకంటి యాకోబు, సాత్విక్, కిన్నెర దేవదానం, పూర్ణకంటి జాషువా, పులుగుజ్జు ప్రభు దాసు, పోలయ్య, బాలయేసు, పలువురు సువార్తికులు పాల్గొన్నారు.

వెంగయ్యకు ఘనంగా సన్మానం



విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంగయ్య పీహెచ్‌డీ డాక్టర్ పట్టా పొందిన సందర్భంగా టీడీపీ సీఎస్‌పురం పట్టణా ధ్యక్షులు తోట చిన్న ఆధ్వర్యంలో సోమ వారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సీఎస్‌పురం ఉప సర్పంచ్ పాములపాటి నరసయ్య, టీడీపీ నాయకులు పునుగుపాటి రవికుమార్, ఎన్‌సీ మాలకొండయ్య, తోట శ్రీరాములు, బత్తుల వెంకటాద్రి, ఎం రామకృష్ణంరాజు, వెంకట్రాముడు, రమేష్, చిన్న, కోనం వెంకట కొండయ్య, చెన్నయ్య, నారాయణ, వెంకటేశ్వర్లు, జె లక్ష్మీదేవి పాల్గొన్నారు.

'పది' విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు: ఒంగోలులోని స్థానిక బాలాజీ నగర్ మున్సిపల్ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోల్ నాయకులు సుబ్బారావు, కేకే కంప్యూటర్స్ అధినేత వలేటి రవీంద్ర ఆధ్వర్యంలో పదో తరగతి మెటీరియల్ లను అందరు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఈపూరు శివప్రసాద్ మరియు విశ్వనాథ మాస్టారు పర్యవేక్షణలో జరిగినది.

ఈ-పంట నమోదును వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రబీసీజన్లో వేసిన వివిధ రకాల పంటలు వివరాలను ఈ పంట నమోదులో వేగవంతం చేయాలని తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఈ పంట నమోదుపై వీ ఏఏలు వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ఆన్లైన్లో లేని భూములకు, సర్వే నంబర్ ఆధారంగా భూమి విస్తీర్ణం వివరాలను వీఆర్వోల ద్వారా వ్రాయించుకొని వస్తే వాటి ఆధారంగా పంట నమోదులో నమోదు చేస్తామన్నారు. వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ మాట్లాడుతూ వీఏఏ, వీఆర్వోలు గ్రామాల్లో అన్ని రకాల పంటలు వివరాల నమోదును వేగవంతం చేసి ఏ ఒక్క రైతు నష్టపోకుండా ఉండేందుకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వేమూరు శ్రీ కీర్తి, వీఆర్వోలు, వీ ఏ ఏలు, పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరులో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రూ. 25వేల ఆర్థిక సహా యంతో పాటు నిత్యవసర సరు కులు అందించారు. వారి తరపున టిడిపి నాయకులు, రెవెన్యూ అధికారులు దాసరి శ్రీనివాసరావుకు అందించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బ్రహ్మయ్య, ఉపతాహసిల్దార్ సుధారాణి, ఆర్ఐ ప్రేమ్ కుమార్, వీఆర్వోలు యార్లగడ్డ శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, టిడిపి నాయకులు షేక్ గౌస్, కొండ్రగంటి శివ, మల్లాది సురేష్ ,నరేంద్ర ఉన్నారు.

రైతులకు ఈ పంట నమోదు పై అవగాహన కలిగించాలి

విశాలాంధ్ర - పర్చూరు : రైతులకు ఈ పంట నమోదు తో ప్రయోజనాలను తెలపాలని సహాయ వ్యవ సాయ సంచాలకులు నాగ బైరు మోహన్‌రావు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలోని రైతు సేవా కేంద్రంలో సోమవారం పర్చూరు సబ్ డివిజన్ పరిధిలోని ఆర్ బి కే సిబ్బందికి, అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు తో ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వం అందించే పరిహారం రైతులకు చెందుతుందని తెలిపారు. వరి ధాన్యానికి ప్రభుత్వం 75 కేజీల బస్తాలు 1740 కొనుగోలు చేస్తుందని దళారులను మోసపోవద్దని తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందించే 20 వేల రూపాయలు త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని, కౌలు రైతులు కూడా పంటను నమోదు చేసుకోవాలని, వారు కూడా అర్హులేనని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు రామ్మోహన్ రెడ్డి, వేణుగోపాల్ ,సుదీర్ బాబు ,సిబ్బంది ఉన్నారు.

అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల నిర్మాణం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని అనంతవరం, విజనంపాడు, గ్రామాలలో అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో, యూనివర్సల్ టొబాకో కంపెనీ వారి సౌజన్యంతో 140 మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం పార్టీ నాయకులు గుద్దె తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ చౌరవతో అనంతవరం గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఒక్కొక్క మరుగుదొడ్డి నిర్మాణానికి సుమారు 25 వేల వరకు ఖర్చవుతుంది తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత మరుగుదొడ్ల వాడకం పై సాంస్కృతిక కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. అసిస్ట సంస్థ డైరెక్టర్ డాక్టర్ జాష్టి రంగా రావు, యూనివర్సల్ కంపెనీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి భరత్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్ట్ అసోసియేషన్ డైరెక్టర్ ఎం విష్ణు ప్రియ, నరసరాజు, కే దేవిడ్ నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, కొరటాల వీరయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

బడుగులకు భరోసా విశాలాంధ్ర దినపత్రిక

క్యాలండర్ ఆవిష్కరణలో వక్తలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విశాలాంధ్ర దినపత్రిక బడుగులకు భరోసాగా కల్పించే విధంగా వార్తలు ప్రచురణ చేస్తూ అండగా ఉంటుందని బహుజన సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు జైభీమ్‌భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పఠి కోటయ్య, నేషనల్ హ్యూమన్‌రైట్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తురిమెళ్ళ అమ్మేశ్వరరావు, గుదే రాజారావు, కొచ్చర వినయ్‌రాజు తదితరులు చెప్పారు. సోమవారం ఎన్జీవో కార్యాలయంలో విశాలాంధ్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పని చేస్తాయన్నారు. విశ్లేషణాత్మక కథనాలతో పరిపాలన వ్యవస్థకు సూచనలు చేసే విధంగా సమాజంలో జరిగే చెడును ప్రశ్నిస్తూ విశాలాంధ్ర పత్రిక ముందు వరసలో ఉంటుందన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి పరిష్కర దిశగా విశాలాంధ్ర ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో మరింత ప్రజాభిమానాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్, జెసిఎంఎమ్ సర్వీస్ సొసైటీ అధ్యక్షులు కన్నెగంటి వెస్లీ,యేపూరి జోసఫ్, న్యాయవాది తమలపాకుల భాస్కర్ రావు, మల్లెల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల తుది జాబితా వెల్లడి

నియోజకవర్గంలో 1,97,445 ఓట్లు

విశాలాంధ్ర - వేమూరు : వేమూరు నియోజకవర్గంలో ఓటర్ల తుది జాబితాను సోమవారం వెల్లడించారు. ఓటర్ల జాబితాను మార్పులు చేసిన తర్వాత నియోజకవర్గంలో ఒక లక్ష 97 వేల 445 ఓట్లు నమోదయినట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి జిల్లా పరిషత్ సీఈఓ వి. జ్యోతి బసు తెలియజేశారు. చుండూరు మండలంలో 38,130 ఓట్లు ఉండగా వాటిలో మహిళలు 19వేల 982, పురుషులు 18 వేల146, అమృతలూరు మండలంలో 37, 349 ఉండగా మహిళలు19 వేల 332, పురుషులు18 వేల 016, వేమూరు మండలంలో 34 వేల 349 ఓట్లు ఉండగా మహిళలు17 వేల 660, పురుషులు17 వేల 088, కొల్లూరు మండలంలో 45 వేల 126ఓట్లు ఉండగా మహిళలు 23 వేల 335, పురుషులు21 వేల 786, భట్టిప్రోలు మండలంలో 42 వేల 092 ఓట్లు ఉండగా మహిళలు21 వేల 532, పురుషులు20 వేల 556 ఓట్లు ఉన్నాయన్నారు. నియోజకవర్గంలో అన్ని తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ల జాబితా అందుబాటులో ఉంటుందని తుది ఓటర్ జాబితాలో తమ ఓట్లను పరిశీలించుకోవాలన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాల నిండిన వారు ఓటు హక్కు దరఖాస్తు చేసుకోవాలని ఎన్నికల అధికారి తెలియజేశారు.

మండల వ్యవసాయ అధికారిగా అవ్వారు మహేష్‌బాబు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల వ్యవసాయ అధికారిగా అవ్వారు మహేష్ బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన టి బాలాజీ గంగాధర్ మెడికల్ లీవ్ పెట్టినందున మహేష్ బాబుకు బాధ్యతలు అప్పగించారు. వెంటనే ఆయన మండల వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశం ఏర్పాటు చేసి మండలంలోని వ్యవసాయ పరిస్థితుల గురించి సమీక్ష జరిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామ వ్యవసాయ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత మెగా పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - నిజాంపట్నం : బాపట్ల జిల్లా శ్రీ సత్యసాయి గ్రామ సేవా విభాగం, రేపల్లె శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని పిల్లలవారి పాలెం గ్రామంలో ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరానికి విశ్రాంత పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పున్నయ్య శాస్త్రి అవసరమైన మందులను ఉచితంగా అందించడానికి ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో కూచినపూడి పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హేమ ప్రియ, సిబ్బంది పాల్గొని పశువులకు వివిధ రకాల పశు వైద్య సేవలు అందించి పాడి రైతులకు పశువుల పెంపకంలో మెళకువలు, సూచనలు అలాగే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించారు. అనంతరం రైతులకు శ్రీ బుర్గుల సంగమేశ్వర శాస్త్రి 100 జామ మొక్కలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా గ్రామసేవా విభాగం ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు, బాపట్ల సమితి సేవాదళ్ సమన్వయకర్త కామేశ్వర రావు, బాపట్ల సమితి ఆధ్యాత్మిక సమన్వయకర్త సుబ్బారావు, సమితి గ్రామసేవ ఇంచార్జి లక్ష్మణ్, మహిళా సేవాదళ్ సమన్వయకర్త కె.సుధారాణి, ఆంజనేయులు, పశుపోషకులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 21మందికి ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర - మార్టూరు : జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మార్టూరులో నిర్వహించిన జాబ్ మేళాలో 21 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఐసిఐసిఐ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, టాటా క్యాపిటల్ సంస్థ ప్రతినిధులు హాజరైన జాబ్ మేళాకు మొత్తం 44 మంది అభ్యర్థులు హాజరు కాగా వారిలో 21 మందిని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. స్థానిక ఓ ప్రైవేట్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాలో జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్, కోఆర్డినేటర్ శ్రీకాంత్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపీనాథ్,కళాశాల సిబ్బంది అభ్యర్థులు పాల్గొన్నారు.

కోలలపూడి, ద్రోణాదుల గ్రామాల్లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

విశాలాంధ్ర - మార్టూరు : సంక్రాంతి పండుగ సందర్భంగా ద్రోణాదుల, కోలలపూడి గ్రామాలలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోలల పూడి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీన కోలలపూడి గ్రామంలో మండల స్థాయి సీనియర్స్ షటిల్ బ్యాట్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజేతలైన అభ్యర్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వరుసగా రూ. 7116 రూ. 5116, రూ.3116 నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించి 9705702377 నెంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాల న్నారు. పోటీలో మార్టూరు, అద్దంకి, కొరిశపాడు, జే. పంగులూరు, యద్దన పూడి, ఇంకొల్లు,పర్చూరు,కారంచేడు, చీరాల వేటపాలెం మండలాల వారు మాత్రమే పాల్గొనాలని ఇతర ప్రాంతాల వారికి ప్రవేశం లేదని వారు తెలిపారు.

- 13న ద్రోణాదుల గ్రామంలో

ద్రోణాదుల బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రాంతీయ షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ డబుల్స్ పోటీలు ఈనెల 13వ తేదీ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలు 45 సంవత్సర వయసు పైబడిన వారు, 45 సంవత్సరాల వయసు లోపు వారు రెండు విభాగాలుగా విభజించి నిర్వహిస్తామని రెండు విభాగాలలోను విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి వరుసగా రూ. 8001, రూ. 5001, రూ. 3001 చొప్పున మొత్తం ఆరు నగదు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. పోటీలో పాల్గొను అభ్యర్థులు ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. పోటీలలో పాల్గొనే అభ్యర్థులకు భోజనం కమిటీ వారు ఏర్పాటు చేస్తారని 45 సంవత్సరముల వయసు పైబడిన విభాగంలో పోటీ చేయు అభ్యర్థులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకొని రావాలని వారు తెలిపారు. పోటీలలో పాల్గొనే అభ్యర్థులు మార్టూరు, అద్దంకి, కొరిశపాడు, జే.పంగులూరు, యద్దనపూడి, ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు,చీరాల, వేటపాలెం మండలాలకు చెందిన వారు మాత్రమే ఉండాలని తెలిపారు. వివరములకు 9959576009 సెల్ నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

విద్యతోనే అభివృద్ధి

విశాలాంధ్ర - కారంచేడు : మండలంలో వయోజన విద్యాశాఖ వాలంటరీ టీచర్లకు పుస్తకాలను పంపిణీ చేశారు. కారంచేదురని వెలుగు కార్యాలయంలో మండల ఎంపీడీవో నేతాజీ, విద్యాశాఖ అధికారి సత్య నారాయణ, వయోజన విద్య కోఆర్డినేటర్ మనోరంజన్, ఏపిఎం మోహన్ తదితరులు ఈ పుస్తకాల కిట్లను అందించారు. చదువుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సంకల్పంతోనే ప్రభుత్వం వయోజన విద్య కార్యక్రమం ప్రారంభించిందని వయోజన విద్య కోఆర్డినేటర్ మనోరంజన్ తెలిపారు.

విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ

విశాలాంధ్ర - అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో రోటరీ ట్రెజరర్ శ్రీనివాసరావు సౌజన్యంతో స్థానిక ఏపీ గిరిజన గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి మల్లాది శ్రీనివాసరావు, జ్యోతి చంద్రమౌళి, సంధి రెడ్డి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట సూపర్ చెక్ నిర్వహణ

విశాలాంధ్ర - తాళ్లూరు : 2024-25 రబీ పంటలో నమోదు ఆయన పంటలను సోమవారం తహసీల్దార్ సంజీవ రావు, వ్యవసాయాధికారి ప్రసాద రావు బృందం సూపర్ చెక్ నిర్వహించారు. తాళ్లూరు-1లో నమోదు చేసిన పంటల వివరాలను, యాప్లో నమోదు అయిన వివరాలను సర్వే నంబర్, విస్తీర్ణం, పంట రకం, నీటి వసతి ఇతర వివరాలను పరిశీలించారు. అర్హులకు న్యాయం జరిగేందుకే ఏడు అంచెలలో తనిఖీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల సర్వేయర్ వై శ్రీనివాస రావు, విఆర్ఓ నాగలక్ష్మి, విఏఏ నాగ రాజు నాయక్, విలేజ్ సర్వేయర్ ఖాదర్ బాషలు పాల్గొన్నారు.

8న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల సర్వసభ్య సాధారణ సమావేశం ఈనెల 8వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని అన్ని విభాగాల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన అన్నారు.

9 నుంచి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర - బల్లికురవ : సంక్రాంతి పర్వదిన పురస్కరించుకొని మండల పరిధిలోని కొమ్మినేనివారిపాలెం గ్రామంలో ఈనెల 9 నుంచి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో గెలుపొందిన విజేతలకు మొదట బహుమతి రూ. 25,116, రెండో బహుమతి రూ. 20,116 ,మూడవ బహుమతిగా రూ.15,116 బహుమతులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సీరియస్‌గా రూ.3,116 అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల టీమ్లు ఈనెల 8వ తేదీ లోపు టీం పేరు నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 8555834197 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు

నష్ట పరిహారం త్వరగా అందించాలి

- జిల్లా అధ్యక్షుడు పర్రె కోటయ్య

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులకు అందవలసిన నష్ట పరిహారం త్వర గా అందించాలని జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్య క్షులు పర్రె కోటయ్య జిల్లా కలెక్టర్ వెంకటమురళికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు 153 మంది ఎఫ్ఐఆర్ స్టేజి నుంచి చార్జిషీట్ వరకు ఇంకా నష్టపరిహారం అందని బాధితులు ఉన్నారని తెలిపారు. రూ. 1. 81 కోట్ల నష్టపరిహారం బాధితులకు రావాల్సి ఉందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు కేవలం రూ.23 లక్షలు మాత్రమే బాధితులకు అందజేశారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బాధితులకు రావలసిన నష్టపరిహారం విడుదల చేసే బాధితులకు న్యాయం చేయాలని పర్రె కోటయ్య కలెక్టర్‌ను కోరారు. ఈ జై భీమ్ రావ్ భారత పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర్ల వినయ్ రాజు, అద్దంకి నియోజక వర్గం ఇన్చార్జి పులిపాటి ఏబేలు పాల్గొన్నారు.

ఆక్వారంగంలో వార్షికాదాయం పెరిగేలా చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర - బాపట్ల : మత్స్య సంపద, ఆక్వా రంగం ద్వారా జిల్లా వార్షికాదాయం 12 శాతం పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విజన్ బాపట్ల-2,047 అమలు ప్రణాళికపై 12 శాఖల అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు. కోస్తా తీర ప్రాంతంలో మత్స్య సంపదకు విస్తారమైన వనరులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మత్స్యకారులు అందిపుచ్చుకునేలా చూడాలన్నారు. ప్రతి మత్స్యకారుడికి, ఆక్వా రైతులకు తప్పనిసరిగా బీమా వర్తింప చేయాలన్నారు. నిజాంపట్నం ఓడరేవు విస్తరణ పనులు వేగంగా జరిగేలా పర్యవేక్షించాలన్నారు. చీరాల వాడరేవు నిర్మాణ పనులు త్వరలో పూర్తి చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ప్రతిపాదనలు త్వరగా పంపాలన్నారు. 289 ఫిషింగ్ టూల్స్ జిల్లాకు మం జూరు కాగా, 15 మంది మత్స్యకారులకు పంపిణీ జరిగాయని, మిగిలినవి మత్స్యకారులకు అందిం చాలన్నారు. 10,050 మత్స్యకారులకు వేట నిషే ధిత సమయంలో పరిహారం అందించడానికి శర వేగంగా సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయంపై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం 35,380 ఎకరాలలో 32,092 రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు సాగు చేస్తున్నారన్నారు. వారికి మార్కెట్ సౌకర్యం కల్పించేలా ఆన్లైన్ లో పోర్టల్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సాధారణ వ్యవసాయం కంటే ప్రకృతి వ్యవసాయం విస్తరణ మరింత పెరగాలన్నారు. కౌలు రైతులందరికీ సిసిఆర్సి కార్డులు జారీచేసి రుణ సదుపాయం కల్పించాలన్నారు. 6,03,300 మెట్రిక్ టన్నుల పాలు ప్రతి ఏటా ఉత్పత్తి జరుగుతుండగా మరింత పెరగడానికి ప్రణాళికలు రూపొందించి లక్ష్యాలు చేరుకోవాలన్నారు. 775 గోకులాల నిర్మాణ లక్ష్యంలో 211 మాత్రమే పూర్తి కావడం ఏమిటని ప్రశ్నించారు. ధాన్యం సేకరణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. నగదు చెల్లింపులలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. యంత్రాల పరిశీలనపై అధికారుల పర్యవేక్షణ ఉం డాలన్నారు. జన ఔషధ కేంద్రాలు నిర్వహణ పక్కా గా ఉండాలన్నారు. బీచ్‌ల అభివృద్ధితో పర్యాటక ప్రాంతాలు మరింత ప్రాచుర్యం పొందుతాయ న్నారు. వాడరేవు నుంచి సూర్యలంక వరకు రహ దారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పర్యాటకులకు సురక్షితమైన బీచ్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి సౌకర్యం కల్పిం చాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు జిల్లాలోని 313 పరిశ్రమలను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిబంధన మేరకు నడుస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. ప్లాస్టిక్ ఉత్పారకాల వాడకా లను తగ్గించడానికి యంత్రాంగం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. భవన నిర్మాణ రంగంలోని కార్మికులందరికీ గుర్తింపు కార్డులు జారీచేయాలని కార్మిక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలు, అసంఘటిత రంగాలలో తనిఖీలు నిర్వహించి కార్మికులకు కనీస వేతనం అమలయ్యేలా చూడాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన చోట కేసులు నమోదు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలలో ఉత్తీర్ణత శాతం మరింత పెరగడానికి అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆయా వర్గాలకు అందేలా చూడాలన్నారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన సామాజిక వర్గాలకు ప్రభు త్వం ప్రవేశపెట్టిన పథకాలను లబ్ధిదారుల పంపిణీ చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, 12 శాఖలకు సంబంధించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రీసర్వేలో తప్పులను వెంటనే పరిష్కరించాలి



విశాలాంధ్ర - మార్టూరు : మండల పరిధిలోని కొలలపూడి లో రీ సర్వేలో ఉన్న తప్పులు వెంటనే పరిష్కరించాలని కొలలపూడి రెవెన్యూ సదస్సులో తహశీల్దార్ ప్రశాంతి కి వినతిపత్రాన్ని అందచేశారు. గ్రామ సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షత రెవెన్యూ సదస్సు జరిగింది. శివాలయంలోని సర్వే నెంబర్ 208లో దేవాలయానికి 20 సెంట్లు కేటాయిస్తే మిగిలిన భూమి కూడా దేవా లయ శాఖ కు చెందిన భూమిగా రీ సర్వేలో ప్రకటించడంతో భూమి కొనుగోలు చేయాలన్న అమ్ముకోవలన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామ కంఠం భూమి ప్రభుత్వ భూమిగా ప్రకటించడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతు న్నారని తెలిపారు. 90 శాతం తప్పులు రీ సర్వేలో జరిగా యని వెంటనే పరిష్కరించాలని కోరారు. అర్హులైన రైతులను చుక్కల భూమి నుండి పరిష్కరించాలని కోరారు. మండల టిడిపి అధ్యక్షుడు తాటి నాగేశ్వర రావు, నాగార్జున,రైతు సంఘ అధ్యక్షులు కందిమల్ల రామ కొటేశ్వరవు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ ఏడుకొండలు, వి.యర్.ఓ వీరయ్య, సర్వే యర్ కృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ శంకర్,అగ్రికల్చర్ అసిస్టెంట్ గోపి, అశ్వనీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- మచిలీపట్నం: అర్హులైన ప్రతి పేదవానికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం స్థానిక నారాయణపురంలో ఇంటింటికి తిరిగి అర్హులైన వారికి ఇళ్లస్థలాలు అర్జీలు రాయించారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్య కుమార్, మహిళా సమైక్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - ఘంటశాల: గోగినేనిపాలెం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశా లలో 10 విద్యార్థిని విద్యార్థులకు గణితశాస్త్రం(లెక్కలు) స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు చేతుల మీదుగా అందజేశారు. పాఠశాలలో పని చేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు డి.ఎల్.వి.బిజిలిరాణి తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ తయారు చేయించి ప్రింటు తీసి, ఒక బైండింగ్ చేసిన బుక్ రూపంలో పిల్లలందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థు లను ఉద్దేశించి ప్రధానోపాధ్యా యులు మాట్లాడుతూ, ఈ స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకొని వంద శాతం ఉత్తీర్ణత , సాధించా లన్నారు. మెరిట్ విద్యార్థులతోపాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు కూడా ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందనన్నారు. స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించిన పాఠశాల గణితశాస్త్ర ప్రధానోపాధ్యా యురాలు డి.ఎల్.వి. బిజిలిరాణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితర విద్య కుటుంబం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో సావి గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రారంభం

విజయవాడ-లబ్బీపేట : 90 సంవత్సరాల అపరిమిత నైపుణ్యాన్ని ప్రాతి పదికగా తీసుకొని, సావి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను విజయవాడ బం దర్ రోడ్‌లో ప్రారంభించారు. సావి వద్ద, లగ్జరీ మరియు వ్యక్తిగతీ కరణ కలుస్తాయి. మేము కేవలం ఆభర ణాలు మాత్రమే కాకుండా, సొగసును మరియు వ్యక్తిగతతను ప్రతిబింబించే అనుభూతిని అందిస్తున్నాము. ప్రత్యేక ఆభరణాల తయారీ నుండి వారసత్వ ఆభరణాల పునరుద్ధరణ వరకు, మా సేవలు ప్రతి అవసరాన్ని తీర్చగల వన్నారు. వధు వరుల కోసం ప్రత్యేక డిజైన్స్ ఉన్నాయ న్నారు.ఇప్పటివరకు వధువులకోసం ఏక్కవ డిజైన్స్ ఉండేవని మా షోరూంలో పెళ్ళి కొడుకులకు కూడ ప్రత్యేక అభరణాల ఉన్నాయని తెలిపారు. ఎక్కడ లేని విధంగా వధు వరులు పెళ్ళి దుస్తులతో అభరణాలు అలంకరించుకొని మ్యాచ్ అవుతాయా లేదా అని చూసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం ఉందన్నారు. విశాలమైన స్థలంతో విజయవాడలోనే అత్యంత పెద్ద ఆభరణాల స్టోరీగా పేరు పొందిన సావి గోల్డ్ అండ్ డైమండ్స్, బంగారం, వజ్రాలు, మరియు పోల్కీ ఆభర ణాల విస్తృతమైన శ్రేణిని అందిస్తోంది. కస్టమర్ల సుకు మారమైన అభిరుచులను తీర్చడంలో సావీ విశిష్ట తను ప్రదర్శిస్తుందని అని స్థాపకులు ప్రవీణ కుమార్, సుశీల కుమార్, సంజయ్ కుమార్, రుణికి జైన్, నూరజ్ జైన్, విటిన్ జైన్, వీరెన్ జైన్, మరియు మెహుల్ జైన్ తెలిపారు.

బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండ : ఎమ్మెల్యే మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. చీరాల నియోజక వర్గానికి సంబంధించి మొత్తం రూ. 20,89,377 కు సంబంధించి 16 చెక్కులను బాధితులకు సోమవారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొం డయ్య అందజేశారు. ఈ సందర్భంగా మాల కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందన్నారు.మెరుగైన వైద్యం నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన

అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం సహయ నిది అందిస్తుం దన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పనిచేస్తున్నారని, ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతు న్నాయని అన్నారు. అనంతరం బాధితులైన మల్లెపోగు అనిత కుమారి, చుక్కా కృష్ణ,నల్ల మోలు శ్రీలేఖ, గరికిన యాకోబు,కుమార్ రాజా, షేక్ బుడే, పి హాసిని, కట్ట అశ్విని, చిరంజీవి, ఏడుకొండలు, కొల్లిబోయిన సాంబశివరావు, వందు శరన్, మణికంత, యానాదిరావు, బాలచంద్రశేఖర్, జితేందర్ కుమార్, కె భవిష్ రెడ్డి,అభినవ్‌లకు రూ. 21 లక్షల సీ ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అందించిన ముఖ్యమంత్రి చంద్ర బాబుకు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొం డయ్యకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

పుస్తక పఠనం యువతకు ప్రయోజకరం..

విశాలాంధ్ర-విజయ వాడ: దేశ ప్రముఖులను సంబంధించిన వివిధ పుస్తకాలను చదవడం యువతకు ఎంతో ప్రయోజనకరమని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్ ఆడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి సూచించారు. విజయవాడలోని ఇందిరగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవంలో భాగంగా సోమవారం 132,, 133 లో ఏర్పాటు చేసిన పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్ ను సందర్శించి ప్రత్యేక పుస్తకాలతో ఏర్పాటు చేసిన విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ పబ్లికేషన్ డివిజన్ ఎంతో కాలంగా ఎన్నో అరుదైన పుస్తకాలని ప్రజలకు అందిస్తుందని, ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ఉద్యోగార్థులకు ఉపయోగపడే ఎన్నో పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవితాలు, రాష్ట్రపతి భవన్ కు సంబంధించిన పుస్తకాలు, అదేవిధంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల ప్రసంగాలతో రూపుదిద్దుకున్న పుస్తకాలను ఇక్కడ ఏర్పాటు చేశామని వీటి ద్వారా ముఖ్యంగా యువత ప్రయోజనం పొందాలని సూచించారు, ఈ కార్యక్రమంలో దూరదర్శన్ విజయవాడ ఉపసంచాలకులు కొండలరావు, ఆల్ ఇండియా రేడియో విజయవాడ సహాయ సంచాలకులు సాయి వెంపాటి, పబ్లికేషన్స్ డివిజన్, హైదరాబాద్ సహాయ సంచాలకులు సిరాజుద్దీన్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీల్డ్ టెండర్లకు అనుమతి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనికిరాని పేపర్లను, పాత కాగితాలను డిస్పోజల్ వినియోగం లేని దాదాపు టన్ను కొనుగోలుకు సంబందించి సీల్డ్ టెండర్లను ఆహ్వానించినట్టు జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ సోమ వారం నుండి 16వ తేదీ వరకు జిల్లా రెవెన్యూ అధికారి కార్యా లయ చాంబర్ నందు సీల్డ్ బాక్స్ ఏర్పాటు చేసినట్టు కార్యాలయ పనిదినాల్లో కొటేషన్లను సమర్పించవచ్చని అన్నారు. నిర్ణీత గదువు లోగా దాఖలు చేసిన అర్హత గల దరఖాస్తు లను పరిశీ లించి అత్యదిక కొటేషన్ కోడ్ చేసిన దరఖాస్తు దారునికి పనికిరాని పాత కాగితాలు, పాత డిస్పోసల్స్ కొనుగోలు చేసుకునేందుకు అర్హత పరిగణించడం జరుగుతుందని డిఆర్ఓ చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలులోని ఇందుర్తి నగర్‌కు చెందిన మందలపు అశోక్ అను నాకు సంబంధించిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. 2025 జనవరి 2వ తేదీన మా ఇంటి వద్ద నుండి మోటార్ బైకుపై జిరాక్స్ తీసుకునే నిమిత్తం షాపు వద్దకు వెళుతుండగా మార్గమధ్యంలో పాస్‌పోర్ట్ పోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. పాస్‌పోర్ట్ నెంబర్: X7621342గా ఉన్నది. దొరికినవారు క్రింది అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.

మందలపు అశోక్
తండ్రి : బ్రహ్మయ్య, డోర్ నెంబర్.22-31-1094
ఇందుర్తి నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ నెంబర్. **9985146663**

మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర - చల్లపల్లి: మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్. అంబేద్కర్, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ తదితర మహనీయుల జీవితాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో స్థిరపడి వ్యాపారవేత్త, చల్లపల్లికి చెందిన రామిశెట్టి ఫణికృష్ణ ఆర్థిక సహకారంతో చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 413 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు దాచుకునే ఫోల్డర్స్ పంపిణీ, వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో సోమవారం జరిగింది. విశ్రాంత ప్రిన్సి పాల్ టి.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మంలో నన్నయ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఎం. ముత్యాలనాయుడు, యువనేత మండలి వెంకట్రామ్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

ఎస్‌యూడీ లైఫ్ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: స్టార్ యూనియన్ డై ఇచి లైఫ్ ఇన్సురెన్స్ కో లిమిటెడ్ నూతన సంవత్సరంలో ఎస్ యూడీ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశం యొక్క శక్తివంతమైన మిడ్-క్యాప్ మార్కెట్ వృద్ధి సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి పాలసీదారులకు ఉత్తేజకరమైన అవకాశాన్ని అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి ప్రశాంత్ శర్మ చెప్పారు. మిడ్‌క్యాప్ కంపెనీలు నిరూపితమైన వ్యాపార నమూనాను కలిగి ఉంటాయని, ఎస్ యూడీ లైఫ్ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్, దాని 6-నెలల రీబ్యాలెన్సింగ్‌తో, బలహీనమైన వాటిని క్రమపద్ధతిలో తొలగిస్తూనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న స్టాక్‌లను హైలైట్ చేస్తుందన్నారు. ఈ ఫండ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 మొమెంటం 50 ఇండెక్స్‌ను ట్రాక్ చేస్తుందని, ఇది రెండు శక్తివంతమైన పెట్టుబడి వ్యూహాలను మిళితం చేస్తుందని చెప్పారు.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, మార్కాపురం

I.A. No. 485/2023 in O.s.No.15/2023

వేములపల్లి రవికిరణ్ - పిటిషనర్/వాది

Vs.

ఇనగంటి రాజేష్ బాబు - రెస్పాండెంట్/ప్రతివాది

నోటీసు

To
ఇనగంటి రాజేష్ బాబు, S/o. అంజనేయులు,
R/o. D. No. 12-18-19/A,
బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర
కొత్తపాలెం గ్రామం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో వాది పలుమార్లు మీకు నోటీసులు పంపించినను వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుటచో గౌరవనీయులైన కోర్టువారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు ఆర్డరు చేసియున్నారు. ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల **తేది. 09-01-2025** పై కోర్టులో **ఉదయం 10-00 గంటలకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును అని ఖండితముగా తెలియజేయుచున్నాము.

హియరింగు తేదీ : 09-01-2025

కె. శంకర్ కుమార్, యు. రవీంద్రనాథ్
పిటీషనరు తరపు న్యాయవాదులు

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, మార్కాపురం

O.S. No. 15/2023

వేములపల్లి రవికిరణ్ - వాది

Vs.

ఇనగంటి రాజేష్ బాబు - ప్రతివాది

నోటీసు

To
ఇనగంటి రాజేష్ బాబు, S/o. ఆంజనేయులు,
R/o. D. No. 12-18-19/A,
బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర
కొత్తపాలెం గ్రామం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో వాది పలుమార్లు మీకు నోటీసులు పంపించినను వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుటచో గౌరవనీయులైన కోర్టువారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అర్డరు చేసియున్నారు. ఇందు విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల **తేది. 09-01-2025** పై కోర్టులో **ఉదయం 10-00 గంటలకు** స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానము చేయబడును అని ఖండితముగా తెలియజేయుచున్నాము.

హియరింగు తేదీ : 09-01-2025

కె. శంకర్ కుమార్, యు. రవీంద్ర నాథ్
పిటీషనరు తరపు న్యాయవాదులు

విశాలాంధ్ర
మంగళవారం 07 । జనవరి । 2025

ఏఐవైఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి ప్రభాకర్

విశాలాంధ్ర - కనిగిరి : అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా 16వ మహాసభలు ఒంగోలులో ఈనెల 26వ తేదీన జరుగుతాయని వాటిని జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి. ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కనిగిరిలో జరిగిన నియోజకవర్గ ఏఐవైఎఫ్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కూటమి ప్రభుత్వం ఆ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. యువతకు ఉపాధి కల్పన చేయకుండా యువతను మోసం చేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. దేశంలో నిరుద్యోగత పెరిగిందని ఘోరంగా విఫలమయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వైద్యం ఉపాధి ప్రాథమిక కులగ రాజ్యాంగంలో గుర్తించినప్పటికీ వాటిని వ్యాపారమైన చేస్తున్నారని, యువతకు ఉపాధి అవకాశాలు లేవని మండిపడ్డారు.16వ జిల్లా మహాసభ సందర్భంగా భగత్‌సింగ్ నేషనల్ ఎంప్లాయ్మెంట్ గ్యారెంటీ స్కీమ్‌కి అమలు చేయాలని యువతకు ఉపాధి కల్పిం చాలని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని తదితర డిమాండ్ల మీద జిల్లా మహాసభల్లో చర్చ జరిపి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వాళ్ళు తెలిపారు.ఈ జిల్లా మహాసభలకు జిల్లా నలు మూలల నుండి యువతి యువకులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టా సుబ్బారావు ఏఐవైఎఫ్ పట్టణ కన్వీనర్ నజీముద్దీన్,రాము తదితరులు పాల్గొన్నారు.

కొణిదలలో ఎస్సీలకు నివేశన స్థలాలు ఇవ్వాలి

బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల : అద్దంకి నియోజకవర్గం బల్లికురవ మండలం కొణిదల గ్రామంలో గత 40 సంవత్సరాలు ఇల్లు లేని ఎస్సీ నిరుపేదలకు నివేశన స్థలాలు ఇచ్చారని నాటి నుండి నేటి వరకు ఆ గ్రామంలో భూ పంపిణీ చేయలేదని వెంటనే నివేశన స్థలాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా అధ్యక్షుడు జేబీ శ్రీధర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ ఒకే ఇంటిలో రెండు మూడు కాపురాలు నివాసం ఉంటున్న పరిస్థితి ఎస్సీ గ్రామంలో నెలకొందన్నారు. పిల్లలతో ఒకే ఇంటిలో ఇరుక్కొని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఎస్సీ కాలనీకి పక్కన ఉన్న సర్వే నంబర్ 519లో 3.5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని వాటిని ఇల్లు లేని ఎస్సీ నిరుపేదలకు పంపిణీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో సర్వే నంబర్ 577లో 25 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని 56 మంది వ్యవసాయ కూలీలకు భూ పంపిణీ చేయవచ్చుని బల్లికురవ తహసిల్దార్ కార్యాలయంలో డిటీగా విధులు నిర్వహిస్తున్న అధికారి నిరాకరిస్తున్నారని తెలిపారు. గతంలో పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆర్డీవోకి అర్జీ అందిస్తే సానుకూలంగా స్పందించి మీకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కానీ భూ పెత్తందారుల దగ్గర డీటీ అవినీతికి పాల్పడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. డిటిని బల్లికురవ నుండి తప్పించకపోతే సిపిఐ బికేఎంయు తహశీల్దారు కార్యాలయం ముందే అర్ధులతో నిరహర దీక్ష చేస్తామని ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐనాయకుడు మామిడి బత్తుల అశోక్ తదితరులున్నారు.

హెల్మెట్ ధరించకుంటే కేసులు నమోదు

విశాలాంధ్ర - ముండ్లమూరు : హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ వై నాగరాజు హెచ్చరించారు. మండల కేంద్రమైన ముండ్లమూరులోని అద్దంకి దర్శి రహదారిలో స్థానిక బస్టాండ్ సెంటర్లో సోమవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. హెల్మెట్, లైసెన్స్, వాహన రికార్డులు, నిబంధనలు పాటించని వాహన చోదకులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలుకెళ్లడం తప్పదన్నారు. ద్విచక్ర వాహన దారులు ప్రయాణ సమయాలలో హెల్మెట్ ధరించి నట్లయితే ప్రమాదాలు కొంతమేర జరగకుండా ఉంటాయన్నారు. ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇచ్చినట్లయితే వారి బంధువుల పైన వారి తల్లిదండ్రులు పైన కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సిబ్బంది సూరిబాబు, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : రేషన్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే సహించేది లేదని అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని బాపట్ల సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ ఫణికుమార్ అన్నారు.మండలంలోని చందోలు పంచాయతీ నదిముల్లాయపాలెం గ్రామంలోని 9వ నంబర్ రేషన్ దుకాణాన్ని సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలో 114 క్వింటాల బియ్యం, 198 పంచదార ప్యాకెట్లు, 147 కందిపప్పు ప్యాకెట్లు తరుగుదల ఉన్నట్లు గుర్తించామని ఆయన చెప్పారు.ఈ మేరకు 6ఏ కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.ఆయన వెంట చందోలు విఆర్ఓలు అరుణ, జ్యోతి ఉన్నారు.

చట్ట పరిధిలో అర్జీలు పరిష్కరిస్తాం

- అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : చట్ట పరిధిలో ప్రతి అర్జీని పరిశీలిస్తామని అడిషనల్ ఎస్పీ టి.పి విఠలేశ్వర్ తెలి పారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల అర్జీలను అడిషనల్ ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను చట్టపరిధిలో పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులపై వెంటనే చట్ట పరిధిలో విచా రణ జరిపి, నిర్దిష్ట గడువులోపు చర్యలు తీసుకోని, భాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిజిఆర్ఎస్ సెల్ ఎస్ఐ శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : సైబర్ క్రైమ్ నేరగాళ్ళు పట్ల జాగ్రత్త వహించాలని పట్టణ సీఐ అహ్మద్‌జానీ సూచించారు. పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం విద్యార్థులకు సీఐ సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు నుంచి కాల్స్ వస్తే జాగ్రత్త వహించాలన్నారు. బ్యాంకు ఖాతా సంబంధించి ఏటీఎం కార్డు పిన్, ఓటిపిలు చెప్పకుండా వారి నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం ద్విచక్ర వాహనం నడుపుతున్న సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరాలన్నారు.తలకు హెల్మెట్ ధరించకుండా ఎవరు వాహనాన్ని నడిపి ప్రమాదాల బారిన పడి ప్రాణాల పైకి తెచ్చుకో వద్దన్నారు. ప్రమాద జరిగిన సమయంలో కేవలం హెల్మెట్ లేని కారణంగా ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. నిర్లక్ష్యం వహించ కుండా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో హెల్మెట్ ధరించాలన్నారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

నల్లగండ్లలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - హనుమంతునిపాడు : మండల పరిధిలోని నల్లగండ్లలో గ్రామ రెవెన్యూ సదస్సు సోమవారం మండల తహసీల్దార్ దిలీప్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా తాహసీల్దార్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే ఈ సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలానే ఈ గ్రామ సభలో వచ్చిన మొత్తం అర్జీలు ఆన్లైన్ కొరకు 18,వేరే వారు ఆన్లైన్ చేసుకొనుట తొలగించుట గురించి 3 దేవాదాయ శాఖ వారి అర్జీలు 2,మొత్తం 18అర్జీలు వచ్చాయని వచ్చిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు,సర్వేయర్ కాకర్ల రమణయ్య,వీఆర్వో బాదుల్లా,గ్రామ సర్వేయర్ అధికారి లక్ష్మీనారాయణ, దేవదాయ శాఖ ఈవో శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి : తహశీల్దార్

విశాలాంధ్ర - కొనకనమిట్ల : మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని మీ భూ సమస్యలను పరిష్కరించు కోవాలని మండల తహశీల్దార్ ఆవుల సురేష్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గొట్లగట్టు గ్రామంలో జరిగిన రెవెన్యూ సదసులలో మాట్లాడుతూ సదసుల్లో 22 అర్జీలు అందజేశారని వాటిలో ఐదు అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించామన్నారు. మిగిలిన అర్జీలను విచారణ చేపట్టి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గొట్లగట్టు సర్పంచి పెరికేసు కుదేవ్ మాట్లాడుతూ గ్రామంలోని పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూర చేయాలని గ్రామానికి స్మశానానికి స్థలాన్ని కేటాయించాలని తహశీల్దార్ దృష్టికి తీసుకురాగా స్పందించిన తహశీల్దార్ గ్రామంలో ప్రభుత్వ భూమిని గుర్తించి స్మశానానికి స్థలాన్ని కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బాబురావు తెలుగు యువత నాయకుడు గొట్లగట్టు సర్పంచ పెరికేసుకుదేవ్ మాజీ టిడిపి అధ్యక్షుడు నరసింహారావు, నాయకులు పరిటాల సుబ్బయ్య, మాజీ కన్వీనర్ వెంకటేశ్వర్ రెడ్డి జవ్వాజి భాషా పతి నాయుడు నాయకులు భీమాంజనేయరెడ్డి, కాశిరెడ్డి అర్బ మహాదేవరెడ్డి మండల సర్వే రాజశేఖర్, వీఆర్వోలు దిలీప్ కుమార్ గ్రామ సర్వే అధికారులు పాల్గొన్నారు.